# ఇందుమతి

ఈతకోట రామారావు



ఇందుమతి మనసు కల్లోల జలధిలా ఉంది!

ఆవేదనా తరంగాలు అంతరంగ సముద్రంలో అలజడిని సృష్టిస్తుండగా భారమైన హృదయంతో ఆఫీసు నుండి ఇంటికి చేరుకుంది ఇందుమతి. చీర కూడా మార్చుకోకుండా నిస్సత్తువగా మంచం మీద వాలిపోయింది.

గుండె లోతుల్లో ఘనీభవించిన దుఃఖం కరిగి కన్నీరై ఎగదన్నుకురాగా నిగ్రహించుకోవటం సాధ్యం కాక వెక్కి వెక్కి ఏడవసాగింది. అలా కొద్దిసేపు రోదించిన తర్వాత కానీ ఆమె గుండె భారం తగ్గలేదు.

'అయినా, ఏడుస్తూ పడుకోవటం వలన తన సమస్య పరిష్కార మవుతుందా?' అనే ఆలోచన మనసులోకి రావడంతో కళ్లు తుడుచుకుంటూ లేచి కూర్చుంది ఇందుమతి.

ఉద్యోగం చేసే ఆడపిల్లలు కొందరు అప్పుడప్పుడు ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటారని విని ఉన్నది తను. ఇప్పుడు ఆ సమస్య తనకే ఎదురవడంతో ఏం చేయాలో తెలియని అయోమయ స్థితిలో పడిపోయింది ఇందుమతి.

ఆలోచనలతో మొద్దుబారిపోయింది ఆమె మనసు.

ఎంత వద్దనుకున్నా సాయంత్రం ఆఫీసులో జరిగిన సంఘటన పదేపదే మనసులో మెదలసాగింది!

•••• •••• ••••

"మిమ్మల్ని మేనేజర్ గారు పిలుస్తున్నారు, మేడమ్!"

ఇందుమతి సీటు దగ్గరికి వచ్చి చెప్పాడు ప్యూన్ బలరాం.

"ఎందుకై ఉంటుందా?" అని ఆలోచిస్తూ మేనేజర్ గదిలోకి ప్రవేశించింది ఇందుమతి.

"కూర్చో, ఇందుమతీ!" కుర్చీ చూపిస్తూ చెప్పాడు మేనేజర్ చలపతిరావు!

ఆఫీసులో ప్రతి ఒక్కరినీ ఏక వచనంలోనే సంబోధిస్తూ ఉంటాడు మేనేజర్! అది ఆయన అలవాటు. దాదాపు నలభై అయిదు సంవత్సరాల వయసు ఆయనది. ఆ వయసునీ, ఆఫీసులో ఆయన హెూదానీ గౌరవించి ఎవరూ కూడా ఆ విషయం గురించి అంతగా పట్టించుకోరు.

ఇందుమతి కూర్చున్న కొద్ది క్షణాల వరకు ఏమీ మాట్లాడలేదు చలపతిరావు. టేబుల్ మీద పేపర్ వెయిట్‌ని గుండ్రంగా తిప్పుతూ గంభీరంగా దాని వంకే చూస్తూ ఉండిపోయాడు.

ఆ తర్వాత తలెత్తి ఇందుమతి ముఖం వంక చూస్తూ, "ఐ యాం సారీ, ఇందుమతీ! నీ కో దుర్వార్త చెప్పవలసి రావటం నాకు చాలా బాధగా ఉంది!" అన్నాడు.

ఇందుమతికి ఏమీ అర్థం కాలేదు. ఏదో తెలియని భయంతో ఆమె గుండె దడదడ లాడింది. అప్రయత్నంగా కుర్చీలో ముందుకు జరిగి, "ఏమిటి సార్?" అంటూ ఆదుర్దాగా ప్రశ్నించింది.

"అహ్మదాబాద్ నుండి మన కంపెనీ ప్రొప్రయిటర్ సంతోష్‌సిన్హా గారు మన బ్రాంచ్ ఇన్‌స్పెక్షన్ కోసం వచ్చి గత వారం రోజులుగా ఇక్కడే ఉన్నారని నీకు తెలుసు. మన బ్రాంచ్‌లో సేల్స్ అంత ఆశాజనకంగా లేవని, బ్రాంచ్ నష్టాలు చూపిస్తున్నదనీ ఆయన మండిపడిపోతున్నారు. నష్టాల బాటలో నడిచే బ్రాంచ్‌కి ఇంతమంది స్టాఫ్ అనవసరం అనే అభిప్రాయానికి వచ్చారు ఆయన. అందుకని ప్రస్తుతానికి ఇద్దరు గుమాస్తాలను తొలగించమన్నారు."

చెప్పటం ఆపి, ఇందుమతి ముఖం వంక చూశాడు మేనేజర్.

ఆయన ఏం చెప్పదలచుకున్నాడో చూచాయగా అర్థం అవుతున్నది ఇందుమతికి. జూనియర్ గుమాస్తాలలో తనూ ఒకతి అని ఆమెకు తెలుసు.

"నువ్వు, ప్రతిమ ఇద్దరూ జూనియర్స్. మీ ఇద్దరినీ తొలగించవలసి వచ్చేలా ఉంది. కాని నేను ఎంతగానో నచ్చచెప్పిన తరువాత ఆయన నాకో అవకాశం ఇచ్చారు. ప్రస్తుతానికి ఒకరిని తొలగించమనీ, మరో ఆరు నెలలు చూసి ఇంప్రూవ్‌మెంట్ లేకపోతే మరొకరిని కూడా తొలగించమన్నారు. ప్రతిమ కంటే నువ్వే జూనియర్. అందుచేత ..." అంతటితో మాటలు ఆపేశాడు ఆయన.

ఇందుమతి ముఖం నిండా చిరు చెమటలు పట్టాయి.

"సార్! ఈ ఉద్యోగమే నాకూ, నా కుటుంబానికీ ఆధారం. ఎం.కాం. చదివిన నేను, సరైన ఉద్యోగం దొరకక ఈ కంపెనీలో క్లర్క్‌గా చేరాను. నేను ఎంత కష్టపడి పనిచేస్తూంటానో మీకు తెలుసు ..." అంటూ చెప్పుకుపోతున్న ఇందుమతి హఠాత్తుగా ఆగిపోయింది.

అందుకు కారణం తన వాదం ఆమె మనసుకే కరెక్ట్ అని తోచకపోవటం.

అంటే తనను ఉద్యోగంలో ఉంచుకుని ప్రతిమను తొలగించమని పరోక్షంగా చెబుతున్నది తను! తన సమస్య గురించి ఆలోచిస్తున్నదే తప్ప ప్రతిమ వైపు నుండి ఆలోచించటంలేదు. తనలాగే ఆమెకూ ఉద్యోగం ఎంతో అవసరం కావచ్చు. ఆమె సమస్యలు ఆమెకు ఉండవా? ఇంత చిన్న విషయం ఆ క్షణంలో తన మనసుకి తట్టకపోవటం ఇందుమతికి ఆశ్చర్య మనిపించింది. కొద్ది క్షణాలు బాధపడింది కూడా.

ఇందుమతి భావాలతో తన కేమీ సంబంధం లేనట్లుగా మేనేజర్ చలపతిరావు మళ్లీ మాటలు పొడిగించాడు.

"చూడు, ఇందుమతీ! నీ క్వాలిఫికేషన్ గురించి కానీ, నీ సిన్సియారిటీ గురించీ, నీ సమర్థత గురించీ కూడా నాకు బాగా తెలుసు. కానీ ఏం చేయగలం చెప్పు! మనం పని చేస్తున్నది ప్రైవేటు కంపెనీలో. ప్రొప్రయిటర్ల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉంటాయి మన ఉద్యోగాలు. ఇంతెందుకు! రే పెప్పుడైనా ఆయనకు కోపం వచ్చి నన్ను వెళ్లిపొమ్మన్నా నేనూ మూటా ముల్లె సర్దుకుని వెళ్లిపోవలసిందే ఇంత సర్వీసు ఉండి కూడా!"

ఆయన చెబుతున్న మాటల్లోని వాస్తవం ఇందుమతికి తెలుసు. అందుకే ఏం మాట్లాడాలో తెలియక మౌనంగా కూర్చుండిపోయింది.

"అయితే ఒక్క అవకాశం మాత్రం ఉంది, ఇందుమతీ!" కళ్లజోడు సవరించుకుంటూ, ఆయన పలికిన మాటలతో ఇందుమతిలో ఆశ పొడసూపింది. ఆయన ఏం చెప్పబోతున్నాడా అని ఆత్రంగా కుర్చీలో ముందుకు వంగింది.

"ఎవరిని తీసెయ్యాలి, ఎవరిని ఉంచుకోవాలి అనేది నా నిర్ణయానికే వదిలేశారు సిన్హాగారు. సీనియారిటీని కాకుండా, సిన్సియారిటీని, ఎఫీషియన్సీని పరిగణనలోకి తీసుకుంటే నిన్ను తొలగించే ప్రమాదం లేదు!"

ఆయన మాటలతో ఇందుమతి మనసులో ఆశాకిరణం మెరిసింది. ఆమె దృష్టికి మేనేజర్ దేవుడిలా కనిపించసాగాడు. అయితే ఆ అభిప్రాయం అదృశ్యమై ఆయన ఇందుమతి కళ్లకి రాక్షసుడిలా కనిపించటానికి ఆ తర్వాత రెండు నిముషాలకన్నా ఎక్కువ సేపు పట్టలేదు.

"మీ ఇద్దరిలో ఎవరు ఉన్నా ఎవరు వెళ్లినా నాకు వచ్చే లాభ, నష్టాలు ఏమీ లేవు. కానీ ఈ ఉద్యోగం నీకు చాలా అవసరం. ఇది కాస్తా పోతే, నువ్వు చాలా బాధలు అనుభవించాల్సి వస్తుంది. అందుకే నే నొకటి ప్రపోజ్ చేస్తున్నాను. నా దంతా గివ్ అండ్ టేక్ పాలసీ! నిన్ను నేను ఉద్యోగం నుండి తొలగించను. అందుకు ప్రతిఫలంగా నాకు నువ్వు కావాలి ... ఒక రాత్రికి ..."

సూటిగా తన కళ్లల్లోకి చూస్తూ ఆయన చెప్పిన మాటలకు నెత్తిన పిడుగులు పడ్డట్టుగా భయంతో వణికిపోయింది ఇందుమతి!

తను వింటున్నది నిజమా?

ఇలాంటి అప్రాచ్యపు కోరికను, అవినీతి బేరాన్నిఎంత నిర్లజ్జగా, నిర్భయంగా వెల్లడించగలిగాడు ఈ పెద్దమనిషి! తన వయసు కూతురో, చెల్లెలో లేరా ఈయనకి! తనని ఇలాంటి కోరిక కోరడానికి మన సెలా అంగీకరించింది?

ఇందుమతి మనసు మొద్దుబారిపోయింది! కోపం తెచ్చుకునే స్థితిని కూడా కోల్పోయినట్లు అచేతనంగా, భావరహితంగా కూర్చుండిపోయింది.

"ఎక్కువ వ్యవధి లేదు. సిన్హా గారు తిరిగి వెళ్లేలోగా ఆర్డర్స్ సంతకం చేయించాలి. రేపటిలోగా నీ నిర్ణయం చెప్పు!" అన్నాడు మేనేజర్.

ఏమీ ఆలోచించే స్థితిలో లేని ఇందుమతి మౌనంగా గది నుండి నిష్క్రమించింది.


*** **** ****

ఆయన కోరికను గుర్తుకు తెచ్చుకుంటేనే ఒళ్లంత చీడ పురుగులు పాకుతున్నట్లుగా అనిపించసాగింది ఇందుమతికి. మనసుతోపాటు తల కూడా భారంగా అనిపించటంతో కాఫీ కలుపుకుని తాగుదామని వంటింట్లోకి నడిచింది. కానీ అక్కడ కూడా ఆలోచనలు ఆమె మనసును వెంటాడుతూనే ఉన్నాయి.

రేపు ఏం జవాబు చెప్పాలి మేనేజర్‌కు?

కాదని చెబితే ఉద్యోగం నుండి తొలగించటం ఖాయం. ఈ ఉద్యోగం పుణ్యమా అని తన బ్రతుకు తను బ్రతుకుతూ ఇంటికి నెలనెలా కొంతడబ్బు పంపగలుగుతున్నది. ఇది కాస్తా ఊడిపోతే మరో ఉద్యోగం దొరకటం ఎంత కష్టమో తనకు తెలియనిది కాదు. అంతవరకు కుటుంబం మొత్తం ఆకలి బాధతో అలమటించవలసిందే!


---



## గోవిందా నసీబ్?

దెబ్బతిని కోలుకున్న గోవింద ప్రస్తుతం సొంతంగా 'నసీబ్' అనే చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. ఇంతకూ వార్తేమంటే, భార్య విధించిన షరతుల వల్ల తన అభిమాన హీరోయిన్లు కరిష్మా కపూర్‌కు కాని, శిల్పాశెట్టి, సోనాలీ బెంద్రేలకు కాని తన చిత్రాలలో అవకాశం ఇవ్వలేకపోయాడు. మమతా కులకర్ణినీ గోవింద తీసుకోలేదు. అసలు సంగతి ఏమిటంటే ఈ చిత్రంలో రాహుల్‌రాయ్ ఉన్నాడు. రెండవ హీరో చుంకీపాండే. ఇద్దరికీ ఒకరంటే ఒకరికి పడదు. అతను చెయ్యను పొమ్మంటే గోవింద ఏం చేస్తాడు? మొత్తం మీద ఈ చిత్రం తర్వాత గోవిందా 'నసీబ్' ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే!

మసూద్ అన్సారి




ఇంటి దగ్గర వార్ధక్యంతో ఏ పనీ చేయలేని తండ్రి, అనారోగ్యంతో బాధపడే తల్లి, చదువుకుంటున్న తమ్ముడు - ఒక్కొక్కరే ఇందుమతి కళ్ల ముందు మెదలసాగారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని తనను ఎం.కాం. వరకు చదివించారు తల్లిదండ్రులు. ఇంకా తనకి పెళ్లి చేయలేకపోయామే అని దిగులుతో నగం కుంగిపోయి ఉన్నారు వారు. ఇప్పుడు తనకి ఈ ఉద్యోగ ఆధారం కూడా లేదని తెలిస్తే?

ఆ ఊహే భరించలేకుండా ఉంది ఇందుమతి!

అలా అని ఆ మేనేజర్ కోరికను ఎలా అంగీకరించగలదు తను?

శీలాన్ని పణంగా పెట్టి ఉద్యోగం నిలుపుకోమని చాలా నునాయానంగా నలహా ఇచ్చాడు ఆ పెద్దమనిషి! కాని అది ఎలా సాధ్యం? తన మనను అందుకు ననేమిరా అంగీకరించటంలేదు.

ఈ పుణ్యభూమిలో స్త్రీ దేవతా స్వరూపంగా పూజలు, గౌరవ మర్యాదలు అందుకుంటున్నదని ఎవరన్నారో కాని వాళ్ల మీద చాలా కసిగా ఉంది ఇందుమతికి. ఇలాంటివన్నీ పుస్తకాల్లో, ప్రసంగాలలో కనిపించాల్సిందే, వినిపించాల్సిందే! వాస్తవ జీవితంలో ఇందుకు పూర్తి భిన్నమైన వాతావరణం రాజ్యమేలుతున్నది. అవకాశం అనేది లభ్యం కావాలే కాని ప్రతి ఒక్కడూ ఆడదాని అనహాయతను ఆధారంగా చేనుకుని ఆమెను దోచుకోవాలని ప్రయత్నించేవాడే! కాకపోతే అంత వయసున్న ఆ మేనేజర్ తనను ఇలాంటి కోరిక కోరడం ఏమిటి?

'ఏం చేయడం? ఈ నమస్యను ఎలా పరిష్కరించుకోవడం?'

కాఫీ తాగుతూ కూర్చున్నప్పటికీ ఇందుమతి మనసులో ఇవే ప్రశ్నలు మెదులుతూ ఉన్నాయి.

ఆ క్షణంలో ఆమెకు తన తండ్రి చక్రపాణి గుర్తుకొచ్చాడు.

పరిపూర్ణమైన వ్యక్తిత్వం ఆయనది. నహనం, నంస్కారం ఆయన వ్యక్తిత్వానికి వన్నె తెచ్చాయి. జీవితంలో ఎలాంటి నమన్య ఎదురైనా చలించేవాడు కాదు. మనో నిగ్రహాన్ని కోల్పోయేవాడు కాదు. తనకు చదువును, నంస్కారాన్ని వ్యక్తిత్వాన్ని జీవితపు విలువలను ఎన్నో నేర్పించాడు. ఆయన వద్ద ఎన్నో అమూల్యమైన విషయాలను ఆకళింపు చేనుకున్నది తను.

"పిరికితనం అనేది పతనావస్థకు పునాది. ఎలాంటి స్థితిలోనూ, ఎటువంటి విపత్కర పరిస్థితులలోనూ నైరాశ్యానికీ, పిరికితనానికీ మన మనసులో చోటు ఇవ్వకూడదు. జీవితంలో ఎదురయ్యే ప్రతి నమస్యకీ పరిష్కారం ఉండనే ఉంటుంది. కాకపోతే ఆ పరిష్కారం ఏమిటన్నది ఆలోచించే నహనం, విజ్ఞత, విచక్షణ పెంపొందించుకోవాలి. అప్పుడు ఏ నమస్యా మనల్ని భయపెట్టదు!"

తండ్రి ఒకసారి ఏదో నందర్భంలో చెప్పిన మాటలు ఇందుమతికి అప్రయత్నంగా గుర్తుకొచ్చాయి. ఆమె మనసులో కొత్త ఉత్సాహం ఏదో చోటు చేనుకుంది. మెదడుకు పదునుబెట్టి ఆలోచించసాగింది!

అప్పుడు మెదిలింది ఆ ఆలోచన ఇందుమతి మనసులో!

కంపెనీ ప్రొప్రయిటర్ నంతోష్ సిన్హా గారు ఇంకా ఊళ్లోనే ఉన్నారు. ఆయనను కలిసి ఈ విషయం గురించి నేరుగా ఆయనతో మాట్లాడితే? తన కుటుంబ పరిస్థితులు, ఉద్యోగం అవనరం గురించి చెప్పుకుంటే ఆయన జాలి చూపించవచ్చునేమో! మేనేజర్ లాగా అందరూ అవకాశవాదులు, మానవతా హీనులు అని ఎందుకు భావించాలి! సిన్హాగారు నహృదయులు ఎందుకు కాకూడదు?

ఇలా ఆలోచించటం ప్రారంభించాక ఇందుమతి మనసుకి ఏదో కొత్త బలం చేకూరినట్లు అనిపించింది.

సిన్హాగారు నగరంలోకెల్లా పెద్ద హోటల్ అయిన అప్సర భవన్‌లో బన చేసినట్లు ఆఫీసులో ఎవరో అనుకుంటూండగా విన్న విషయం ఇందుమతికి గుర్తొచ్చింది. వెంటనే లేచి హడావుడిగా తయారయింది. ఇంటికి తాళం పెట్టి రోడ్డు మీదికి వచ్చింది. సాయంకాలం కావటంతో రోడ్లన్నీ బాగా రద్దీగా ఉన్నాయి. ఒక ఆటో పిలిచి అందులో ఎక్కి కూర్చుని, అప్సర భవన్‌కి పోనిమ్మని చెప్పింది.

తను తీసుకున్న ఈ నిర్ణయం తన జీవితాన్ని ఊహించని మలుపు తిప్పబోతున్నదని ఆ క్షణం ఇందుమతికి తెలియదు!

*** *** ***

సంతోష్ సిన్హా తన ఎదురుగా కుర్చీలో కూర్చు ఉన్న ఇందుమతి వంక ఆశ్చర్యంగా చూస్తున్నాడ

తన కంపెనీలో పనిచేసే ఒక క్లర్క్ తనన కలవటం కోసం ఇలా తన హోట వెతుక్కుంటూ రావడం ఆ ఆశ్చర్యానికి కారణ

ఇందుమతి కంఠం విప్పింది. ఇంగ్లీమ చెప్పసాగింది -

"నే నిలా మీ హోటల్ గదికి రావటం మీ ఆశ్చర్యకరంగానూ, ఇబ్బందికరంగాన ఉండొచ్చని నాకు తెలును. నా సాహసాన క్షమించి, నేను చెప్పబోయే విషయాన సావధానంగా వినండి. నహృదయం ఆలోచించండి!"

"నెవర్ మైండ్, మిస్ ఇందుమతీ! మీ చెప్పదలచుకున్నది నిర్భయంగా నిరభ్యంతరంగా చెప్పండి!" చిరునవ్వుత అన్నాడు నంతోష్ సిన్హా.

అతనికి తెలుగు భాష రాకపోవటంవలన నంభాషణ ఇంగ్లీషులో కొనసాగుతోంది.

ఇందుమతి చెప్పటం ప్రారంభించింది.

దాదాపు పది నిముషాలు పట్టింది ఇందుమతి తను చెప్పదలచుకున్న విషయం మొత్త చెప్పేనరికి.

ఉద్యోగం నిలబడాలంటే మేనేజర్ కోరి కోరికను చెప్పటానికి కూడా ఆమె నంకోచించలేదు ఆ విషయం చెబుతున్నప్పుడు నంతోష్ సిన్హ ముఖం కోపంతో ఎర్రబడటం ఇందుమతి దృష్టి దాటిపోలేదు.

అంతా విన్న తర్వాత సిన్హా ఇందుమతి ప్రశ్నించాడు -

"అన్ని బ్రాంచీలు లాభాలలో నడుస్తూండగ ఇక్కడి బ్రాంచీలు మాత్రం నష్టాలు చూపిస్తూండటం నాకు ఆశ్చర్యంగా ఉంది. మీ అభిప్రాయంలో ఇందుకు కారణాలు ఏమిటంటారు?"

బ్రాంచ్ నష్టాలలో ఎందుకు నడుస్తున్నద ఇందుమతికి తెలును. సిన్హాగారు స్వయంగా ప్రసక్తి తీసుకురావడంతో తనకు తెలిసి నిజాలను వెల్లడించటానికి ఆమె వెనుకం వేయలేదు. మేనేజర్ సేల్స్ సెక్షన్‌ని ఎలా నిర్లక్ష్య చేస్తున్నదీ, ప్రకటనల పట్ల ఎలాంటి ఉత్సాహ ప్రదర్శించకపోవటం, రిప్రజెంటేటివ్స్ దగ్గ పార్టీల దగ్గర కమిషన్స్ ఎంతెంత స్వీకరిస్తున్న అన్నీ వివరించి చెప్పింది.

ఇందుమతి చెబుతున్న విషయాలు విన్న సి గారి ముఖం కోపంతో జేవురించింది. కొద్ది క్షణాల ఏదో ఆలోచిస్తూ ఉండిపోయాడు. ఆ తర్వా అన్నాడు -


"మేనేజర్ గురించి నాకు చాలా రకా ఫిర్యాదులు వచ్చాయి. అయితే నరైన మని దొరక్క అతన్నే కొనసాగించవలసి వస్తోంది. కా ఇంకా అలా చేయటం ప్రమాదకరం అని మాటల వల్ల స్పష్టమవుతున్నది."

# రక్తదానం చేయ తరలిరండి

మానవ శరీరాల్లోని రక్తం ఏ, బి, ఏబి, ఓ గ్రూపులుగా నాలుగు రకాలు. ఇందులో 'ఓ' గ్రూపు రక్తం గలవారు మిగతా గ్రూపుల వారందరికీ రక్తదానం చేయవచ్చు. అందుకే దీనిని 'యూనివర్సల్ బ్లడ్ డోనర్' అని పిలుస్తారు. రక్తం మార్పిడితో చావు బ్రతుకుల్లో ఉన్న రోగిని రక్షించవచ్చు. ఈ విషయం 17వ శతాబ్దం వరకు చాలా మందికి తెలియదు. 1665లో మొదటిసారిగా డాక్టర్ లాయడ్ కుక్క శరరంలోకి వేరే రక్తాన్ని ఎక్కించాడు. 14వ లూయీ ఆస్థానంలోని డాక్టర్ జీన్‌డానీ మానవ శరీరంలోకి మేక రక్తాన్ని ఎక్కించి సఫలీకృతు డయ్యాడు. ఒక ఆరోగ్యవంతుడైన మనిషి ప్రతి సంవత్సరం అయిదుసార్లు రక్తదానం చేయవచ్చు.

ఇలా దానం చేసిన రక్తం తిరిగి ఒక పక్షం (15) రోజులలోగా మీ శరీరంలో భర్తీ అవుతుంది. రక్తంలో ఉండే ద్రవపదార్థ భాగాన్ని ప్లాస్మా అని పిలుస్తారు. రక్తంలోని చక్కెర స్థాయిని ఇన్సులిన్ అనే ఎంజైమ్ నియంత్రిస్తుంది. మనిషిలోని రక్తపోటును కొలవడానికి స్ఫిగ్మోమానోమీటర్‌ను ఉపయోగిస్తారు. ఆరోగ్యవంతుడైన మనిషి శరీర బరువులో రక్తం తొమ్మిది శాతం ఉండాలి. మనిషి గుండె గంటకు 75 గేలన్ల రక్తాన్ని పంప్ చేస్తుంది. అంటే ఒక కారు ఓవర్‌టాంక్‌ను గుండె 7 నిముషాలలో నింపుతుంది. రక్తం గ్రూపులలో రెండు పద్ధతులు ఉంటాయి. ఇవి ఎంఎన్ పద్ధతి ఒకటికాగా, రెండవది ఆర్‌హెచ్ పద్ధతి. 1927లో ఎంఎన్ పద్ధతిని కనిపెట్టగా, 1940లో ఆర్‌హెచ్ పద్ధతిని కనిపెట్టడం జరిగింది. రక్తంలో గల ప్రొటీన్‌ల వలన రక్తం స్రవించినప్పుడు రక్తపు మరకల గుర్తులు గుండ్రని ఆకారం కలిగి ఉంటాయి.

శరీరంలో విటమిన్ కె లోపం ఉంటే శరీరానికి గాయాలయినప్పుడు స్రవించే రక్తం గడ్డకట్టకుండా అధికంగా స్రవించి తద్వారా మనిషికి హాని కలిగిస్తుంది. ఎడ్ స్వెలూక్ హోవర్డ్ అనే ఫిలడెల్ఫియాకు చెందిన బలశాలి (1977 నుండి 1940) అతని జీవిత కాలంలో 1056 పింట్ల రక్తదానం చేశాడు. ఈనాడు సంవత్సరానికి అయిదు పింట్లకు మించి రక్తదానాన్ని అనుమతించరు. ఏదైనా ప్రమాదం ఏర్పడినప్పుడు అత్యవసరంగా రక్తం అవసరం కావచ్చు. ఇటువంటి పరిస్థితుల్లో మీ రక్తం గ్రూపు వివరం తెలిసి ఉండటం ఎంతైనా



ఉపకరిస్తుంది. ఇది మీ గుర్తింపులో ఒక భాగం. కనుక మీ రక్తం గ్రూపును తెలుసుకొనడం కనీస విధి.

సేకరణ:పి.వి.ఎస్.రవీంద్ర వర్మ
(జిన్నూరు)

---

కుర్చీలో వెనక్కి వాలి దీర్ఘమైన ఆలోచనల్లోకి వెళ్లిపోయారు సంతోష్ సిన్హా. ఆయనను డిస్టర్బ్ చేయటం ఇష్టం లేనట్లుగా మౌనంగా కూర్చుండిపోయింది ఇందుమతి.

రెండు నిముషాల తర్వాత సిన్హా తలెత్తి సూటిగా ఇందుమతి ముఖంలోకి చూస్తూ అన్నాడు - "మిస్ ఇందుమతీ! నే నొక నిర్ణయానికి వచ్చాను. ఈ మేనేజర్ పదవీ బాధ్యతలను మీకు అప్పజెపుతాను. దీ న్నొక సవాలుగా స్వీకరించగలరా?"

ఆశ్చర్యంతో నోట మాట రాలేదు ఇందుమతికి!

సంతోష్ సిన్హా మళ్లీ తన మాటలను కొనసాగించాడు.

"మీరు కామర్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ అంటున్నారు కనుక ఇంత ధైర్యంగా ఈ నిర్ణయాన్ని తీసుకోగలుగుతున్నాను. పైగా, మీ ధైర్యం, చొరవ, వాగ్ధాటి నన్ను ఆకర్షించాయి. సమస్యను మీరు విశ్లేషించిన తీరు మీ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తున్నది. నా నిర్ణయం తప్పు కాదని మీరు రుజువు చేయగలరనే విశ్వాసం నాలో కలుగుతోంది. ఏమంటారు?"

ఇందుమతికి తన వ్యక్తిత్వం మీద, ప్రతిభ మీద, సామర్థ్యం మీద విశ్వాసం ఉంది. సంతోష్ సిన్హా తనకు అప్పగించిన బాధ్యతను విజయవంతంగా నిర్వహించగలననీ, కంపెనీనీ మళ్లీ లాభాల బాటలోకి నడిపించగలననీ విశ్వాసం ఆమెలో పరిపూర్ణంగా ఉంది.

అందుకే కృతజ్ఞతా పూర్వకంగా తన అంగీకారాన్ని సిన్హాగారికి తెలియచేసింది!

**** **** ****

మరునటి రోజు ఉదయం ఆఫీసుకి వెళ్లిన ఇందుమతికి తన నిర్ణయం గురించి మేనేజర్‌తో చెప్పవలసిన అవసరమే కలగలేదు.

అందుకు కారణం - మేనేజర్‌ని ఉద్యోగం నుండి తొలగిస్తూ సిన్హా గారు అప్పటికే ఆర్డర్సు జారీ చేసి ఉన్నారు. కంపెనీ నష్టాలలో నడవటానికి మేనేజర్ అశ్రద్ధ, అసమర్థత, బాధ్యతా రాహిత్యం కారణాలుగా ఆరోపిస్తూ ఆయనను ఉద్యోగం నుండి తొలగించారు.

ఇందుమతిని చూసి మేనేజర్ తల దించుకున్నాడు. ఆయన ముఖం నల్లగా మాడిపోయి ఉంది. ఈ పరిణామం ఆయన ఏమాత్రం ఊహించనిది!

ఆ సాయంత్రానికి అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తుతూ సిన్హా గారు మరొక ఆర్డరు జారీ చేశారు.

ఆ రోజునుంచీ ఆ బ్రాంచ్‌కి ఇందుమతిని ఇన్‌ఛార్జ్ మేనేజర్‌గా నియమించిన ఆర్డర్స్ అవి.

ఇందుమతి పెద్దగా ఆశ్చర్యపోలేదు - విషయం ముందే తెలుసు కాబట్టి!

స్టాఫ్ ఒక్కొక్కరే వచ్చి ఇందుమతిని అభినందించసాగారు.

"మిస్ ఇందుమతీ! మీ ఆధ్వర్యంలో ఈ బ్రాంచి మళ్లీ లాభాల వైపు పయనిస్తుందనే నమ్మకం నాకు ఉంది. అదే జరిగిననాడు మిమ్మల్ని ఈ బ్రాంచ్‌కి పర్మనెంట్ మేనేజర్‌గా చేస్తాను. విష్ యు ఆల్ ది బెస్ట్!" అని అభినందించి ఆ రాత్రికే అహ్మదాబాద్ వెళ్లిపోయారు సిన్హాగారు.

మేనేజర్ కుర్చీలో కూర్చున్న ఇందుమతి సిన్హా గారికి మనసులోనే కృతజ్ఞతలు అర్పించింది.

ప్రతిమ ఇందుమతి గదిలోకి వచ్చింది.

"ఇందూ! ఆ మేనేజర్ గాడికి తగిన శాస్తి జరిగింది. రెండ్రోజుల క్రితం వాడు నాతో ఎలాంటి చండాలపు బేరం పెట్టాడో తెలుసా? ఈ రోజు వాడికి ఏం సమాధానం చెప్పాలా అని భయపడుతూ ఆఫీసుకి వచ్చా ననుకో!" అంటూ ఇంకా ఏదో చెప్పబోయింది ప్రతిమ.

ఇందుమతి ఆమెను వారించింది. ఏం జరిగిందో ఆమె ఊహించగలిగింది. తనతో పెట్టినటువంటి బేరమే ప్రతిమతో కూడా పెట్టి ఉంటాడు మేనేజర్ అని ఆమె అర్థం చేసుకోగలిగింది. అలాంటి స్వార్థపరులు, అవకాశవాదులు అన్ని దారుల్లోనూ తమ ప్రయత్నాలు కొనసాగిస్తారు. ఒకటి కాకపోతే మరొకటన్నా సక్సెస్ కాకపోతుందా అనే ఆశతో.

మేనేజర్ తనతో కూడా అలాంటి బేరమే పెట్టాడని ఇందుమతి ప్రతిమతో చెప్పలేదు. ఇందుమతితో కాసేపు మాట్లాడి ఆమెను అభినందించి వెళ్లిపోయింది ప్రతిమ!

కుర్చీలో రిలాక్స్‌డ్‌గా వెనక్కి వాలింది ఇందుమతి!

ఆమె మనసు సంతోషంతో, గర్వంతో నిండిపోయి ఉంది.

ఆ సాయంత్రం సిన్హా గారిని కలవాలని తను తీసుకున్న నిర్ణయం తన జీవిత గమనాన్ని ఊహాతీతంగా మార్చివేయటం ఇందుమతికి ఆశ్చర్యంగా ఉంది. అలాంటి నిర్ణయమే తను తీసుకుని ఉండకపోతే ఈపాటికి తను శీలాన్నో ఉద్యోగాన్నో కోల్పోయి ఉండేది. తననూ, తన ఉద్యోగాన్నీ కాపాడుకోవటమే కాకుండా ఊహించని స్థాయికి చేరుకోగలిగింది. అంతేకాదు, పరోక్షంగా ప్రతిమను కూడా ఈ విపత్కర పరిస్థితి నుండి తప్పించగలిగింది.

"సిన్హా గారి నమ్మకాన్ని నిజం చేసేలా కంపెనీ పురోభివృద్ధికై తను ఈ రోజునుండీ శ్రమించాలి. అదే తన ధ్యేయం!" మనసులోనే గట్టి నిర్ణయం తీసుకుంది ఇందుమతి!

★